# (దేవుని) ఆయన ఆశ్చర్యకరమైన ప్రేమ మరియు కృప

## శారా లేఖకు స్వాగతం !

అన్ని నామములకంటే అత్యంత ఉన్నతమైన, ప్రశస్తమైన ప్రభువైన యేసు క్రీస్తు నామములో మీకు ప్రేమ పూర్వకమైన వందనములు !

నా ప్రియ స్నేహితుడా, నీవు దిగులు, విచారము, అపరాధము, సిగ్గు, భయము, నిరాశ, ఒంటరితనము, మరణము లేక ఆత్మహత్య వంటి ఆలోచనలతో ఇబ్బంది పడుచున్నావా? నీవు ఎప్పుడయినా శాంతి, సంతోషము మరియు ప్రేమ భరితమైన ఒక క్రొత్త జీవితంకొరకు ఆశించావా ? ఈరోజు నీవు అటువంటి క్రొత్త జీవితాన్ని యేసు క్రీస్తులో ఆనందించవచ్చు. ఇది నీకు దేవుని ఉచిత బహుమానము ! బైబిలు ఈవిధంగా చెప్తోంది ....

దేవుడు తన స్వరూపమునందు (నేలమంటితో) నరుని సృజించెను వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను దేవుడు ఈ మొదటి మానవునికి ఆదాము అని పేరు పెట్టెను. దేవుడు ఆదామునకు ఒక స్త్రీని సహకారిగా నిచ్చెను (హవ్వ). వారు ఏదేను తోటలో నివసించిరి. దేవుడు వారితో ఆ తోటలో నున్న ప్రతి వృక్ష ఫలములను నిరభ్యంతరముగా తినవచ్చును, అయితే మంచి చెడ్డల తెలివి నిచ్చు వృక్ష ఫలములను తినకూడదు ; వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను. అయితే, దేవుడు తినకూడదని ఆజ్ఞాపించిన ఫలమును వారు తిని, దేవునికి వ్యతిరేకముగా అవిధేయులై పాపము చేసిరి. దీని వలన వారు ఆత్మీయముగాచనిపోయిరి. (దేవుని నుండి వేరు చేయబడిరి) మరియు ఏదేను తోట నుండి బయటకు వెళ్లగొట్టబడిరి.

బైబిలు ఈ విధముగా చెప్తోంది...

ఇట్లుండగా ఒక మనుష్యుని (ఆదాము) ద్వారా పాపమును (అవిధేయత) పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. (రోమా 5:12)

నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు. (రోమా 3:11)

ఏ భేదమును లేదు ; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. (రోమా 3:23)

మనుష్యులందరూ నా వశములో ఉన్నారు. తండ్రులేమి కుమారులేమి అందరును నా వశములో ఉన్నారు ; పాపము చేయువాడెవడో వాడే మరణము నొందును (యెహెజ్కేలు 18:4)

ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23ఎ)

కావున మానవులు **అందరు** పాపులు మరియు నరకములో మరణమునకు పాత్రులు **అయితే...**

దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము (రోమా.6:23బి)

దేవుడు మనలను ఎంతగానో ప్రేమించెను కావున, ఆయన తన ఏకైక కుమారుడైన యేసు క్రీస్తును ఈ లోకము లోనికి, మనలను మన పాపములనుండి విమోచించి (రక్షించి), తద్వారా మనలను నిత్య నరకాగ్ని నుండి కాపాడుటకు పంపెను. యేసు క్రీస్తు వచ్చి మన స్థానములో తన యొక్క పాపరహితమైన విలువైన రక్తము ఇచ్చి, మన పాపముల కు అపరాధ రుసుం చెల్లించి **మన స్థానములో మరణించెను.** యేసు క్రీస్తు పాతి పెట్టబడెను మరియు దేవుడు ఆయనను మరణము నుండి లేపెను. (యోహాను 3:16: రోమీయు లకు 5:8, 10:98 చూడుము).

ఎందుకనగా మన మాయనందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను. (రెండు కొరింథి 5:21)

దేవుడు తన వంతు చేసెను. ఇప్పడు నీవంతు. ఇప్పడు నీ వద్ద చేయుటకు ఏమి ఉన్నది?

ఎవరైనా పరలోకము లోనికి ప్రవేశింపకోరినచో అతడు / ఆమె ఆదాము నుండి వారసత్వముగా పొందిన ఆత్మ (ఆదాము యొక్క పాపము చేత అది చనిపోయి / దేవుని నుండి వేరు చేయబడెను) మరల జన్మించవలెను లేక క్రొత్తగా జన్మించవలెను అని యేసు చెప్పెను. ఒకడు నీటిమూలముగాను ఆత్మ మూలముగాను జన్మించితే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పచున్నాను. (యోహాను 3:5) అని యేసు సమాధానము చెప్పెను.

(ఇక్కడ నీరు అనగా మీరు ఇప్పడు చదివే దేవుని వాక్యము, మరియు ఆత్మ అనగా దేవుని యొక్క పరిశుద్ధాత్మ)

మీరు క్షయబీజము నుండి కాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్య మూలముగా అక్షయ బీ జము నుండి పుట్టింపబడినవారు. (1 పేతరు 1:23)

ఇంకా విపులముగా చెప్పాలంటే, పాపి దేవుని వాక్యము వినినప్పడు, అది అతని హృదయమును గుచ్చును మరియు పరిశుద్ధాత్మ 'పాపము' మరియు 'నీతి' మరియు 'తీర్పు' లను గురించి అతన్ని / ఆమెను ఒప్పించును.

ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కం టెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగును విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించు చున్నది. (హెబ్రీయులకు 4:12)

నీవు (అనగా అందరు మనుషులు) నరకాగ్ని వైపు వెళ్లుచుండిరని పరిశుద్ధాత్మ అర్థము చేసుకోవటానికి సహకరించును. నిన్ను నీవు తగ్గించుకొని, దేవుని వైపునకు తిరిగి, నీ పాపములను గురించి పశ్చాత్తాపము (పాపములను విడిచి) పడిన యెడల, దేవుడు :

- నీ పాపములను నుండి నిన్ను క్షమించెను
- యేసు నీ కోసము వచ్చి నీ స్థానములో మరణించెనని నీకు విశ్వాసము నిచ్చును.
- యేసు నీ యొక్క జీవితాధిపతి మరియు నీ యొక్క సొంత రక్షకుడని నీవుఒప్పకొనుటకు అంగీకరించుటకు నీకు ఉచితముగా కృపను అనుగ్రహించెను.

భోజనానికి ఒక అతిథిని మీరు ఆహ్వానించారకోండి. మీరు ఏం చేస్తారు ? మీ ఇంటినిమీరు శుభ్రపరచి, అతిథి మీ ఇంటికి వచ్చి తలుపు తట్టినప్పడు, మీరు తలుపు తెరచి, "దయచేసి లోనికి రండి" అంటారు కదా ?

ఏవిధముగా నయితే అతిథిని ఆహ్వానించుటకు మన ఇంటిని మనము శుభ్రముగా ఉంచుకుంటామో అదే విధముగా మనము మన యొక్క హృదయములలో యేసు క్రీస్తును ఆహ్వానించుటకు మన హృదయములను శుభ్రముగా ఉంచుకొనవలెను. మొదటి మెట్టు ఏదనగా, మన హృదయములు "మురికి" (పాప భరితముగా) గా ఉన్నవని గుర్తించుట. నిజమునకు, మన హృదయములు మనము చూడలేనంత చెడ్డవిగా ఉన్నవి !

హృదయము **అన్నిటికంటే మోసకరమైనది.** అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు (యిర్మీయా 17:9)

సబ్బు మరియు నీరు మన హృదయములను శుద్ధిపరచలేవు. ప్రశస్తమైన **యేసు రక్తము మాత్రమే** మన పాప భరిత హృదయములను శుభ్రపరచును.

...ఆయన కుమారుడైన **యేసు రక్తము** ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:7బి)

దేవుని కృపామహాదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన (యేసు) రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది (1 ఎఫెసీ 1:7-8)

పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱె పిల్లవంటి క్రీస్తు రక్తము చేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా. (1 పేతురు 1:18-19)

మనము మన పాపములను నేరుగా దేవునితో ఒప్పకొని అంగీకిరించి (క్షమాపణ చెప్పి) మరియు నిజముగా పశ్చాత్తాప పడవలెను. అనగా, మన పాపమును గురించి మనము దేవునితో ఒప్పకొని, దాని నుండి మరలి, దేవుని వైపునకు తిగరవలెను. మన పాపముల

ను క్షమించి మనలను శుభ్రముగా, తెల్లగా చేయుటకు దేవుడు మన
పశ్చాత్తాపము కొరకు ఎదురు చూస్తున్నాడు.

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతి మంతుడును గ
నుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలనుపవిత్రులనుగా చేయు
ను (1 యోహాను 1:9)

యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు - రండి మన వివాదము తీర్చుకొందుము మీ పాపములు
రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమమువలె తెల్లబడును. కెంపువలె ఎఱ్ఱనివైనను అని గొఱ్ఱెబొచ్చువ
లె తెల్లనివగును (యెషయా 1:18)

మన హృదయము తలుపు లోపలి నుండి తాళము వేయబడిన ఒక ఇల్లు వంటిది. మనము దాని
తాళము తీసి, తలుపు తెరచి, మన హృదయము లోనికి యేసును ఆహ్వానించవలెను.

ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవ్వడైనను నా స్వరము విని
తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ
అతడును భోజనము చేయుదుము. (ప్రకటన 3:20)

కాబట్టి ప్రియమైన మిత్రమా, దయచేసి ఇప్పడు ఈ చిన్న ప్రార్థనను చేసి, నీ హృదయ
ములోనికి యేసును ఆహ్వానించెదవా ; ఇది ఒక నిముషము కంటే తక్కువ సమయ
ము మాత్రమే తీసుకొంటుంది. పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ఏమి చెప్పచున్నదనగా,
యేసు ప్రభువని నీ నోటితో ఒప్పకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయ
మునందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యు
డు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పకొనును. (రోమీయులకు 1
0:9-10)

దయచేసి జాగ్రత్తగా చదివి, నమ్మి, ఈ ప్రార్థనను నీ చెవులతో నీవు వినునట్లుగా చేయుము, నీ హృ
దయపూర్వకముగా ఈ ప్రార్థనను చేయుట చాలా ముఖ్యము మరియు,
నీవు నాకు కాదు, దేవునికి ప్రార్థిస్తున్నావని గుర్తించుకో.

ఇప్పడు ప్రార్థించుదాము ....

**ప్రియమైన దేవా,**

నేను ఒక పాపిని. నన్ను క్షమించుము. నా పాపములను క్షమించుము.

యేసు యొక్క ప్రశస్తమైన రక్తములో నన్ను కడిగి, శుభ్రపరచి మంచువలె తెల్లగానున్న చేయ
ుము. యేసు నా కొరకు చనిపోయి, పాతిపెట్టబడెనని నేను నమ్ము
చున్నాను. మీరు యేసును మృతులలో నుండి లేపినారని నేను నమ్ముచున్నాను. నేను ఇప్ప
డే యేసును నా జీవితాధిపతిగాను, నా సొంత రక్షకునిగాను అంగీకరిస్తున్నాను. నా దేవుడైన
యేసు, ఇప్పడే నా హృదయములోనికి దయచేసిరండి.

ప్రభువైన యేసు, మీకు నా ఆత్మ, మనస్సు మరియు శరీరమును అప్పగించు చున్నాను.

యేసుని నామములో, సాతానును మరియు నా జీవితములో సాతాను యొక్క పనులను నే ను గద్దించి వదిలి పెట్టుచున్నాను. ప్రభువైన యేసు. మీ యొక్క పరిశుద్ధాత్మతో నన్ను నింపువ ు మరియు మీకు ఏ విధముగా కావలెనో ఆ విధంగా నన్ను తయారుచేసి, నన్ను సర్వసత్యవ ులోనికి నడిపింపుము.

నా పాపములను క్షమించి, నన్ను రక్షించి, మరియు మీ ప్రశస్తమైన బిడ్డగా నన్ను చేసుకొనిన ందుకు మీకు స్తోత్రములు, తండ్రీ, యేసుని నామములో ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

మనము ఏదయినా పొందినప్పడు "వందనములు" అని చెప్తాము కదా ? వందనములు చెప్పట విశ్వాసము యొక్క పవిత్రమైన అర్పణ, దయచేసి, "వందనములు యేసు" అని చెప్పండి. ఇప్పడు నీవు నిజముగా, పై పైన మాత్రము కాకుండా, నీ హృదయము నుండి ప్రార్థన చేసిన యెడల, ప్రియ ం స్నేహితుడా, నిన్ను ఒక చిన్న ప్రశ్న అడుగుదును.
ఆలోచించి సమాధానము చెప్పము.

ఇప్పడు యేసు ఎక్కడ ఉన్నాడు ?

- 
- 
- 
- 
- 

మీ సమాధానము 'యేసు ఇప్పడు నా హృదయములో ఉన్నాడు' అయినట్లయితే, నీవు నిజ ముగా ప్రార్థించావని నేను నమ్ముదును అవును. యేసు ఇప్పడు నీ హృద యములో ఉన్నాడు.

యేసును మీ యొక్క ప్రభువు మరియు రక్షకునిగా అంగీకరించి ఆ ప్రార్థనను మీరు చేయునంత వరకు దేవునితో మీ యొక్క అనుబంధము నీవు 'సృష్టికర్త మరియును సృష్టి' గా వుండెను అయితే ఇప్పడు అది ప్రేమ గల తండ్రి మరియు అతని ప్రియమైన కుమారుడు / కుమార్తె గా మారినది.

దేవుని వాక్యము ప్రకారము నీవు ఇప్పడు రక్షింపబడినవావు (మరల జన్మించావు). నీవు నిజమైన క్రైస్తవుడవు. దేవుని బిడవైనావు. (యెహోను 1:12-13 ప్రకారము) తన్ను ఎందరంగీకరించిరో వారికందరికీ, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని, రక్తమువలనైనను శరీరేచ్ఛవలన నైనను మానుషేచ్ఛవలననైనను పుట్టినవారు కారు.

ఈ ప్రపంచములో, ప్రతి జన్మకు (జీవము) ఒక విత్తనము (వీర్యము) మరియు ఒక అండము కావలెను. ఆత్మానుసారమైన లోకములో, అండము అనగా మన ఆత్మ మరియు విత్తనము అనగా నిత్యమైన, చెదిరిపోని దేవుని వాక్యము.

మీరు క్షయబీజము నుండి కాక, శాశ్వతము జీవము గల **దేవుని వాక్యమూలముగా** అక్షయ బీజనము నుండి **పుట్టింపబడినవారు** గనుక నిష్కపటమైన సహోదర ప్రేమకలగునట్లు, మీరు సత్యమునకు విధే యులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారై యుండి, యొకనినొకడు హృదయ పూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి. (1 పేతరు 1:23-25)

కావున సంతోషించుము, ఉత్సహించుము - నీవు ఇప్పడు క్రొత్తగా జన్మించిన నిత్యమైన దేవుని కుటుంబములో బిడ్డవి, మరల జన్మించుట అనగా ఒక క్రొత్త వ్యక్తి, అగుట దేవుడు నీవు ఆ విధముగా ఉండవలెనని కోరుచున్నాడు. అవును ఇప్పడు యేసు మీ హృదయంలో ఉన్నాడు. మనము ఏదైన ను పొందుకున్నప్పడు ధన్యవాదాలు చెప్తాము.
ధన్యవాదాలు చెప్పటమంటే విశ్వాసాన్ని స్వేచ్ఛంగా వ్యక్త పరుచుటయే దయచేసి వంద నాలు యేసూ అని చెప్పండి. యేసు క్రీస్తును మీ ప్రభువుగా రక్షకునిగా అంగీకరిస్తూ
మీరు ఈ ప్రార్థన చేయకముందు, దేవునితో మీ సంబంధము ఒక సృష్టి కర్తకు ఆయనసృష్టికి ఉన్న సంబంధము, అయితే ఇప్పడు అది ఒక ప్రేమించే తండ్రికి అతని ప్రియమైన కుమారుడులేక కువ వార్తెకు ఉన్న సంబంధముగా మార్చబడినది.

ఇది దేవుని యొక్క " రక్షణ ప్రణాళిక " !

ఆయన కృప ద్వారా దేవుడు మనకు రక్షణ అందజేసెను (ఆ కృపకు మనము అయోగ్యులము) మనము దానిని విశ్వాసము ద్వారా (నమ్మి) పొందుకోవాలి (మనదిగా చేసుకోవాలి) మనము ఏమీ చెల్లించనవసరము లేదు. కనుక ఈ విధంగా వ్రాయబడెను.
దేవుని ఉచితమైన కృపావరము (రోమా 6:23బి)

**"ఉచిత** బహుమానం" అనగా **విలువ లేని** బహుమానం **కాదు.** రక్షణ దేవుని యొద్ద నుండి మానవజాతికి అత్యంత ప్రశస్తమైన, విలువకట్టలేని బహుమానం ఎందుకనగా యేసు తన ప్రాణముతో తన విలువైన రక్తముతో దాని (మన పాపముల కొఱకు).యొక్క వెల చెల్లించెను

ఒకవేళ నేను మీకు ఒక పెన్ను బహుమానముగా ఇచ్చనచో మీరు "ఓ ఇది ఒక అందమయిన పెన్ను " అని దానిని ప్రతి దినం ఉపయోగించవచ్చు లేక "ఇది ఒక పెన్ను మాత్రమే"అని అజాగ్రత్తగా ఎక్కడయినా పారవేయవచ్చు. మీ రక్షణ భాగ్యాన్ని **సజీవంగా** ఉంచండి !!

---

బైబిలు (దేవుని వాక్యం) మీకు, నాకు, సకల మానవజాతికి, దేవుని నియమ నిబంధనలు ఉపదేశిస్తున్న 'ఉపయోగకరమైన నిబంధనావళి, మనము ఎలా జీవించాలి. ఏమి చేయాలి ఏమి చేయకూడదు ఇక పై జీవనానాకి మనము ఏవిధంగా తయారవాలనే నియామవళి.

ముందుగా చెప్పిన విధంగా, దేవుని యొక్క నిత్య కుటుంబంలో మీరు నూతనంగా జన్మించిన ఒక శిశువు శిశువుకు ముఖ్య ఆహారం పాలు ; నిర్మలమైన వాక్యమును పాలుగా పేతురు వివరించాడు (1 పేతురు 2:2)

బైబిలు ఈ విధంగా చెప్తోంది "మన మంచి క్రియలన్నియు మలినమైన వస్త్రము వలె (యెషయా 64:6) అనగా దేవుని యెదుట మురికి గుడ్డవలె ఉన్నవి. మన మతము, సంఘము, వర్గము ఏవీ మనలను నరకాగ్ని నుండి రక్షించలేవు. ఏ మత గురువులైనను కడకు క్రైస్తవ మత గురువులకు కూడ మనలను నరకాగ్ని నుండి కాపాడలేరు.

మన పాపాల వలన మనమందరమూ నరకమునకు పోవలసినవారము.  అదే మనకుతగిన స్థల
ము.  నరులెవ్వరూ మనలను నరకాగ్ని నుండి కాపాడలేరు.  కాని యేసు
మాత్రమే రక్షించగలడు.

మనము స్వర్గాన్ని "ఆర్జించలేము" అని బైబిలు చెపుతుంది.  యేసు క్రీస్తు ద్వారా దేవుని కృపవలన,
అది మనకు దేవుడు అనుగ్రహించిన బహుమానము.  యేసు మాత్రమే
స్వర్గానికి మార్గం.  మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు.  ఇది మీ వలన కలి
గినది కాదు, దేవుని వరమే.  అది క్రియల వలన కలిగినది కాదు. గనుక
ఎవడును, అతిశయపడ వీలు లేదు. (ఎఫెస్సీ 2:8-9)

మీరు, యేసు క్రీస్తును మీ స్వంత ప్రభువుగా రక్షకునిగా అంగీకరించకుండా మరణించినట్లైతే అగ్ని
జ్వాలని నిత్య నరకాగ్నికి మీరు నిరంతరము అప్పగించబడి నశించి పోయినట్లే.అదే ఇక్కడ ప్రాముఖ్య
త. క్రైస్తవుని జీవితము, నిజముగా ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వ్యక్తిగత బంధము ; నాకును ప్రభువై
న యేసుక్రీస్తు మధ్యనున్న సంబంధము, నీది కూడ
అంతే నీకు మరియు ప్రభువైన యేసు క్రీస్తుకు మధ్యనున్న సంబంధము అయి వుండాలి. నీ యొక
్క అనుబంధము ఎల్లప్పడు వుండులాగున చూసుకొనుము !

నీవు ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టినట్లయితే, నీవు కూడా ఒక క్రైస్తవుడవుదునని
అనుకొనవచ్చును.  అయితే, నిజమేమిటంటే, ఎవరు కూడా క్రైస్తవుడుగా పుట్టరు, లేక
ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టి, పెంచబడినంత మాత్రాన ఎవరు కూడా క్రైస్తవుడు అవరు, ఎందు
కనగా దేవుడు పక్షపాతము చూపడు.  (రోమీయులకు 2:11) ఒక వ్యక్తి
ముస్లిం లేక హిందూ లేక ఇతర మత సంబంధమైన కుటుంబములో జన్మించుట తప్పకాదు.  సమ
స్త మానవాళి కొరకు యేసు చనిపోయెను. (యోహాను 1:12-13, రోమియులకు 5:6)

ఇట్టివారిలో గ్రీసు దేశస్థుడని యూదుడని భేదము లేదు ; సున్నతి పొందుటయని సున్నతి పొందక
పోవుటయని భేదము లేదు ; పురుషుడు అని స్త్రీ అని భేదము లేదు ; కాథలిక్ అని ప్రొటెస్టెంట్ అ
ని భేదము లేదు ; ఆర్థోడాక్స్ అని ఎపిస్కో పలియని భేదము లేదు ;మెథడిస్ట్ అని బాప్టిస్ట్ అని భేద
ము లేదు : నామ మాత్ర క్రైస్తవుడు అని ముస్లిమ్ అని భేదము లేదు : హిందు అని బౌద్ధ మతస్థుడ
ని భేదము లేదు : అందరూ క్రీస్తులో ఒక్కటే.
క్రీస్తు అందరిలో ఉండును.  (గలతీయులకు 3:28, కొలస్సీ 3:11 చూడుము)

యూదుడని గ్రీసు దేశస్థుడని భేదము లేదు : ఒక్క ప్రభువే అందరికీ ప్రభువై యుండి, తనకు  ప్రా
ర్థన చేయువారందరి యెడల కృపచూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు.  ఎందుకనగా - ప్రభు
వు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడు
ను.  (రోమీయులకు 10:12-13)

ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్లుగా ఉండెను : ఇప్పుడైతే అంతటను
అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు.  యేరూషలేము వె
ుదలుకొని సమస్త జనములలో ఆయనపేరట మారుమనస్సును పాప క్షమాపణయు ప్రకటింపబడ
ునని యు వ్రాయబడి యున్నది.  ( అపోస్తులులకు 17:30,
లూకా 24:47)

చాలా మంది దేవుడు లేడని అనుకుంటారు లేక కొంతమంది చివరి క్షణములో దేవునిని పిలువ వచ్చనని అనుకుంటారు : కానీ, విచారమేమంటే, పండ్రెండు గంటలకు ఒక నిముషము ముందే చనిపోవుదురని వారు గుర్తించరు ! వారికి చివరి అవకాశము దొరకదు ! మొదటి అవకాశమే

ఉత్తమమైన అవకాశము, దయచేసి దానిని తెలివిగా ఉపయోగించు కొనుము. చాలా మంది న రకమంటే నవ్వుదురు, కాని నరకము నిజము.

ప్రఖ్యాత గ్రంధకర్త డాంటే ఇలా వ్రాశాడు నరక ద్వారముల యొద్ద దీనిలోనికి ప్రవేశించి వారందరు మీ నీరీక్షణ వదులుకోండి, అనే పెద్ద బోర్డు పెట్టబడియుండును అని తన అభిప్రాయం తెలిపాడు.

జ్ఞానులలో జ్ఞాని అయిన సొలొమోను రాజు ఏమని వ్రాశాడంటే తెలివిగల వ్యక్తి ఎవరంటే, క్రిందను న్న నరకమును తప్పించుకొనువాడే (సామెతలు 15:24) దీని అర్థమేమంటే, ఒక వ్యక్తి 100 సంవ త్సరాలు బ్రతికి, చర్చికో లేక మసీదుకో లేక గుడికో నియమముగా వెళ్ళి, ఎప్పుడూ ప్రార్థనలు చేసి, ద ానములు చేసి, బీదలకు సహాయము చేసి, పసిబిడ్డగా వున్నపుడు బాప్తిస్మము పొందుకొని, రొట్టె, ద్ దాక్షరసం తీసుకొని, ఉండవచ్చును. ఏసు క్రీస్తుతో వ్యక్తిగత సంబంధము లేనట్లయితే, అతడు నశించపోయినవాడే.

యేసు క్రీస్తు నిన్న నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు : అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉన్నాడు. (హెబ్రీయులకు 13:8)

యెహోవానయిన నేను మార్పులేనివాడను.. (మలాకీ 3:6a)

అతడు / ఆమె ప్రభువైన యేసు యొక్క నామము రక్షకునిగా అంగీకరించినచో యేసు ఆ వ్యక్తిని నరకాన్ని నుండి తప్పించును, ఎందుకనగా ఆయన శక్తి లేని వాడును, అసమర్థ డును కాదు గాని, ఆయన వాక్కును ఆయన తప్పడు.

దేవును కృపవలన, నీవు ఇప్పుడు దేవుని యొక్క బిడ్డవి అయినావు. ఎప్పుడయితే పిల్లలు మాట వి ంటారో, అప్పుడు తల్లిదండ్రులు ఎంతో సంతోషించి అనందించుదురు.
ఎప్పుడూ, మన తండ్రియైన దేవుని సంతోషపరుచుటయే మన హృదయ కోరికయై ఉండవలెను. నీ యొక్క పరలోక తండ్రియైన దేవునికి విధేయతతో రెండవ మెట్టుగా నిన్ను నీవు యేసుక్రీస్తు మరణము సమాధి మరియు పునరుద్ధానము యందు సాదృశ్యముగా గుర్తింపబడి ఆ యన పునరుత్థానము అనే కొత్త జీవము లోనికి అడుగుపెట్టుట కు నీటి బాప్తిస్మము తీసుకొనవలెను.

ఇప్పుడు నీవు దేవుని యొక్క శాశ్వత కుటుంబమునకు చెందిన వాడవని చెప్పుటకు పరిశుద్ధాత్మ ముందు చెల్లింపుగా నీలో ఉన్నావు. నీవు పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణత ను పొందుకొనవలెను. మరియు అన్యభాషలతో మాట్లాడుట ద్వారాను ఒక నూతనమైన పరిశుద్ధ క్రైస్తవ జీవితమును విజయవంతముగా జీవించుట ద్వారా బుజువు చేయగలవు.

మనము బైబిలులో చెట్లతో పోల్చబడితిమి. ఒక మంచి చెట్టు తన మంచి ఫలముల ద్వారా తెలియబడును మరియు ఒక చెడ్డ చెట్టు తన చెడు ఫలముల ద్వారా తెలియబడును, అని

యేసు చెప్పెను బైబిలు మనలను మారుమనస్సుకు తగిన మంచి ఫలములను ఫలించుమని ఆజ్ఞాపించుచున్నది !

## పశ్చాత్తాపము అనగా నేమి ?

నీవు (అనగా అందరూ) నరకము వైపు వెళ్ళుచున్నావు. వెళ్ళుచుండగా, నీవు యేసుక్రీస్తు యొక్క సువార్తను విన్నావు. అప్పుడు పరిశుద్ధాత్మ "పాపము", 'నీతి' మరియు 'నిత్య తీర్పు' లను గురించి నిన్ను ఒప్పించగా, నీవు పాపివని మరియు నరకము వైపు వెళ్ళు చున్నావని గుర్తించావు. నీవు అక్కడనే ఆగి దేవుని వైపునకు తిరిగి నీ పాపమును గురించి ఆయన క్షమాపణ వేడి, క్రీస్తును అనుసరించుటకు తీర్మానము చేసుకొన్నావు. ఇదే పశ్చాత్తాపము అది నీ జీవితములో "ప్రాముఖ్యమైన మలుపు",

నిన్ను నీవు హృదయమునందు తగ్గించుకొని, పరిశుద్ధాత్మ నీ జీవితమును మార్చుటకు అవకాశము నిమ్ము. నీ ప్రవర్తన, నీ వేషదారణ, ముఖ్యముగా నీ యొక్క మాటల యందు మరల జన్మించుట అనగా ఒక క్రొత్త వ్యక్తిగా దేవుడు నీవు ఉండాలని కోరుచున్నాడు.

కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి : పాతవిగతంచెను, ఇదిగో క్రొత్తవాయెను. (2 కొరింథీ 5:17)

నిన్ను రోజూ కలిసే ప్రజలు నీలో తప్పకుండా మార్పును చూడవలెను, మరియు "నీకు ఏదో జరిగింది, ఏమిటది" ? అని నిన్ను అడుగవలెను. నీవు అప్పుడు వారితో యేసు ఇప్పుడు నాలో ఉన్నందున ఈ మార్పు జరిగింది, ఆయనే నన్ను మార్చెను అని చెప్పగలవు. నిజమైన క్రైస్తవ జీవితము ఇతరులం ప్రభువైన యేసును చూచుటకు ఒక ప్రతిబింబము! ఆ అవకాశమును ఉపయోగించుకొని, వారికి రక్షణ అనగా ఏమిటో చెప్పి, యేసును వారి జీవితము లోనికి అహ్వానించి, రక్షణ పొంది, తిరిగి ఎలా జన్మించాలో తెలియపరచుము.

ఈ యొక్క వెబ్సైట్ను గురించి వారికి చెప్పుము. క్రింద వున్న సులువుగా పూర్తి చేసే ఈ మెయిల్ ఫార్మ్ను పూర్తి చేయుము. ఒక క్లిక్తో మీ యొక్క మిత్రులందరకు ఈ మెయిల్ చేయవచ్చును. (ఈ వెబ్సైట్ను మీ యొక్క ఫేవరెట్లలో బుక్ మార్క్ చేసి కొనవచ్చును).

**గమనిక !** మనలో ప్రతి ఒక్కరము తీర్పు దినమందు దేవుని యెదుట నిలువబడి మనము ఈ భూమి మీద చేసిన ప్రతి పనికి, ప్రతి మాటకు, మరియు ప్రతి ఆలోచనకు లెక్క చెప్పవలెను: బైబిలు ఏమి చెప్పుచున్నదనగా "మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను : ఆ తర్వాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27) తీర్పు దినమందు ప్రతి ఒక్కరితో ముఖాముఖిగా కలుసుకొనుటకు దేవుడు సమయము కేటాయించెను. ఇది ఖచ్చితము ! ఏ ఒక్కడు కూడా విడువబడడు ! కావున, రేపు దేవుని యెదుట నిలువబడులాగున, ఈ రోజు జీవించుము !

నీవు పైన ఇవ్వబడిన ప్రార్థనను చేసినావా ? లేనట్లయితే, నీవు ఇప్పుడు ప్రార్థించి, దేవునియొక్క ఉచితమైన నిత్యజీవమనే బహుమానమును పొందుకొనుము.

నేను ఒక పాపిని. నన్ను క్షమించుము. నా పాపములను క్షమించుము. యేసు

యొక్క ప్రశస్తమైన రక్తములో నన్ను కడిగి, శుభ్రపరచి మంచువలె తెల్లగానున్న
చేయుము. యేసు నా కొరకు చనిపోయి, పాతిపెట్టబడెనని నేను నమ్ముచున్నాను. మీరు యేస
ును మృతులలో నుండి లేపినారని నేను నమ్ముచున్నాను. నేను ఇప్పడే యేసును నా జీవితాధిప
తిగాను, నా సొంత రక్షకునిగాను అంగీకరిస్తున్నాను. నా
దేవుడైన యేసు, ఇప్పడే నా హృదయములోనికి దయచేసిరండి. ప్రభువైన యేసు,
మీకు నా ఆత్మ, మనస్సు మరియు శరీరమును అప్పగించుచున్నాను. యేసుని నామములో, సా
తానును మరియు నా జీవితములో సాతాను యొక్క పనులను నేను
గద్దించి వదిలి పెట్టుచున్నాను. ప్రభువైన యేసు. మీ యొక్క పరిశుద్ధాత్మతో నన్ను
నింపుము మరియు మీకు ఏ విధముగా కావలెనో ఆ విధంగా నన్ను తయారుచేసి, నన్ను సర్వస
త్యములోనికి నడిపింపుము. నా పాపములను క్షమించి, నన్ను రక్షించి,
మరియు మీ ప్రశస్తమైన బిడ్డగా నన్ను చేసుకొనినందుకు మీకు స్తోత్రములు, తండ్రీ, యేసుని న
ామములో ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

నీవు ఈ రోజు ప్రార్థన చేసి, యేసుక్రీస్తును అంగీకరించినట్లయితే, (ఈ వెబ్‌సైట్ ద్వారా), (ప్రియ త
మ్ముడు / చెల్లి, దయచేసి నాకు ఒక ఈ మెయిల్ (sarah@his-amazing-love.org) పంపుము, నేను కూడా నీతో సంతోషించెదను. నీవు క్రింద వున్న గెస్ట్‌బక్‌లో / గెస్ట్ మా
ప్‌లో సంతకము చేయుట ద్వారా ఇతరులకు, యేసు క్రీస్తులో నీకు ఏర్పడిన
క్రొత్త విశ్వాసమును తెలియజేయవచ్చును.

నీకు బైబిలు వున్నదా ? ఈ రోజు బైబిల్‌లో, "నేను రక్షింపబడ్డాను / క్రొత్తగా జన్మించాను (ఈ రోజు డేటు)" లేక "నేను యేసును నా యొక్క ప్రభువు మరియు రక్షకునిగా అంగీకరించాను (ఈ రోజు డేటు)" లేక "నేను క్రైస్తవునిగా మారిన రోజు (ఈ రోజు డేటు)"
అనని వ్రాయుము.

ఎవరయినా నిన్ను "నీవు రక్షింపబడ్డావా లేక కొత్తగా జన్మించావా" అని అడిగినట్లయితే, అవును, ఆ
యన కృపద్వారా అని చెప్పుము.

దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నే
ను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను ... (1 యోహాను 5:13)

ప్రభువైన యేసుక్రీస్తు యొక్క కృప మీతో సదా తోడైవుండును గాక, ఆమెన్.

క్రీస్తులో మీ యొక్క.

**సారా.**

ప్రియ స్నేహితుడా, నీవు ఎయిడ్స్, కేన్సర్, గుండెనొప్పి, నడుము నొప్పి లేక ఏదైనా కుదరిని, ముదిరిన వ్యాధితో బాధపడుచున్నావా ?  నీవు మానసికంగా కృంగి పోయావా ?
దేవుని అభిషిక్తుడైన, కుమారుడైన, యేసుక్రీస్తు మాత్రమే నిన్ను స్వస్థపరచగల దేవుడు.  యేసుక్రీస్తు ఒక్కరే అన్ని రకములైన, భౌతిక, మానసిక వ్యాధులను స్వస్థపరచగలరు...
గాని, నీవు సమస్త మహిమను ఆయన నామమునకు యివ్వవలెను.  యేసుక్రీస్తు ద్వారా నీవు పొందిన స్వస్థతను నీ సాక్ష్యము ద్వారా అనేకులకు తెలియజేసిన యెడల యేసుక్రీస్తు నామమును మహిమ పరచగలవు.  నీవు యిష్టపడిచో నీ చేతిని నీకు
వ్యాధి వున్ననీ దేహభాగముపై వుంచి ఈ విధముగా ప్రార్థించుము.

నా ప్రభువైన యేసు, నీవు దేవుని కుమారుడవు, నీ వాక్య ప్రకారము, 1 పేతరు2:24 ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత పొందితిరి.  నీవు నన్నుస్వస్థపరచువాడవు.  నేను పడుచున్న బాధ (నీ వ్యాధి చెప్పుము).  నీవు నా ప్రార్ధనకు జవాబు
ఇచ్చి నన్ను పూర్తిగా స్వస్థ పరచగలవు.  నీ జీవ వాక్యామును నేను అనుదినము చదివి, ఈ వాక్య ప్రకారము నా మిగిలిన జీవితముతో, మీ ప్రశస్త నామ మహిమార్థము జీవించెదను.  స్వస్థత నిచ్చే గాయములను బట్టి వందనములు నన్ను స్వస్థపరచినందుకు
వందనములు ఆమెన్.